GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 6 | సంచిక : 230 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | బుధవారం 03-04-2024 | పేజీలు : 4

విలేకరులు కావలెను.

డిజిటల్ మీడియాలో అగ్రగామిగా ఉన్న స్పాట్ న్యూస్ స్పీడ్‌గా అందించే టీ-మీడియాలో పనిచేయడానికి, జిల్లా, నియోజక వర్గ, మండల ఇంచార్జీలు, విలేకరులు కావలెను.

Regd. No. 100/20

అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత

కొత్తవారికి అవకాశం ఉంటుంది.

ఆసక్తి కలవారు తమ వివరాలను క్రింది నెంబర్లకు పంపండి

8500515365, 7382990365, 8919710365



# రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్

- తెరపైకి అసలు సూత్రధారులు
- మాజీ మంత్రి కేటీఆర్‌కు చుట్టుకుంది.
- నోటీసులు పంపేందుకు రంగం సిద్ధం

**టీ మీడియా, ఏప్రిల్ 2 ,హైదరాబాద్ బ్యూరో :**
ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తుంది. ఇప్పటివరకు నలుగురు పోలీస్ ఉన్నతాధికారులను అరెస్టు చేశారు స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం. త్వరలోనే వారిచ్చిన వాంగ్మూలం ఆధారంగా ఈ కేసులో రాజకీయ నాయకులకు పోలీసులు నోటీసులు జారీ చేయనున్నారు. ఇప్పటికే నేతల వివరాలను రాబట్టిన పోలీసులు అధికారిక నోటీసులు పంపేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. మరోవైపు అరెస్ట్ అయిన అధికారుల రిమాండ్ రిపోర్ట్ బహిర్గతం కావడంతో తమ ఫోన్లు టాప్ అయ్యాయి అంటూ పలువురు నేతలు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ కు, రాష్ట్ర డిజిపికి ఫిర్యాదు చేశారు.ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఏ-4 నిందితుడిగా ఉన్నాడు మాజీ ఓఎస్డీ రాధా కిషన్ రావు. ఆయన రిమాండ్ రిపోర్టులో పోలీసులు స్పష్టంగా దుబ్బాక, మునుగోడు ఉప ఎన్నికల సమయంలో ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు వెల్లడించాడు. ఫోన్ ట్యాపింగ్ ద్వారా ప్రణీత్ రావు అండ్ కో ఇచ్చిన సమాచారం ఆధారంగా ప్రతిపక్ష నేతలకు సంబంధించిన డబ్బులను సీజ్ చేసినట్టు రాధా కిషన్ రావు పోలీసుల ముందు ఒప్పుకున్నాడు. ఈ క్రమంలోనే దుబ్బాక అప్పటి బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు రాష్ట్ర డిజిపిని కలిసి ఫిర్యాదు చేశారు. దుబ్బాక ఉప ఎన్నికల సమయంలో తనతో పాటు తన కుటుంబ సభ్యుల ఫోన్లను టాప్ చేసినట్టు ఫిర్యాదు చేశారు. 2020లో జరిగిన దుబ్బాక ఉప ఎన్నికల సందర్భంగా ప్రణీత్ రావు అండ్ కో తన ఫోను టాప్ చేసినట్టు ఫిర్యాదు చేశారు.అప్పట్లో ప్రణీత్రావు ఇచ్చిన సమాచారం ఆధారంగా టాస్క్ ఫోర్స్ పోలీసులు బేగంపేట్ వద్ద రఘునందన్ రావుకి సంబంధించిన కోటి రూపాయల నగదును సీజ్ చేశారు. సిద్దిపేటకు సంబంధించిన చిట్ ఫండ్ కంపెనీ నడుపుతున్నారు రఘునందన్ రావు బంధువులు. ఫోన్ ట్యాపింగ్ ద్వారా వారి సంభాషణలు విన్న ప్రణీత్ రావ్ అండ్ కో టాస్క్ ఫోర్స్ పోలీసులకు సమాచారం అందించడంతో రఘునందన్ రావుకు చెందిన కోటి రూపాయలు సీజ్ చేశారు. అయితే ఈ ఘటనపై తాజాగా హరీష్ రావుతో పాటు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ఫిర్యాదు చేశారు రఘునందన్ రావు. తన ఫోన్లు టాప్ చేసిన రాజకీయ నాయకులపైన చర్యలు తీసుకోవాలంటూ ఆయన రాష్ట్ర డిజిపిని కలిసి విన్నవించుకున్నారు.ఇక తాజాగా ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం మాజీ మంత్రి కేటీఆర్‌కు సైతం చుట్టుకుంది. కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్ల నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నేత కేకే మహేందర్రెడ్డి హైదరాబాద్ పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజల స్వేచ్ఛకు భంగం కలిగించే విధంగా ఫోన్ ట్యాపింగ్‌లకు పాల్పడిన నేతలపై చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయన ఫిర్యాదు చేశార. ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి సిరిసిల్ల ప్రాంతంలో ఏర్పాటైన వార్ రూమ్‌ను కేటీఆర్ నడిపించారంటూ మహేందర్ రెడ్డి ఫిర్యాదు చేశారు. సిరిసిల్ల సెంట్రిక్‌గానే మొత్తం ట్యాపింగ్ జరిగిందని ఆయన ఆరోపించారు.ఇక ఈ ఫిర్యాదులపై మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు. కాంగ్రెస్ నేతలకు ట్వీట్‌తో కౌంటర్ ఇచ్చారు కేటీఆర్. తనపై ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలను లీగల్‌గా ఎదుర్కొంటానని ట్వీట్ చేశారు. కె.కె. మహేందర్, యెన్నం శ్రీనివాస్ రెడ్డితో పాటు, మంత్రికి లీగల్ నోటీసులు ఇస్తానని కేటీఆర్ చెప్పారు. నిరాధార ఆరోపణలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. లేకుంటే న్యాయపరమైన పరిణామాలు ఎదుర్కోవాలని కేటీఆర్ హెచ్చరించారు.ఇక తాజాగా రాష్ట్ర డిజిపి ని కలిసి ఫిర్యాదు చేశారు కాంగ్రెస్ నేత సమ్మిరెడ్డి. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫామ్ హౌస్ లో వార్ రూమ్ ఏర్పాటు చేసుకున్నారని అందులో తనిఖీలు జరిపించాలని రాష్ట్ర డిజిపిని కలిసి వినతి పత్రం అందించారు. ఫోన్ ట్యాపింగ్ ద్వారా సంపాదించిన ఆస్తుల వివరాలు బయటకు తీయాలని ఆయన డిమాండ్ చేశారు. కేసీఆర్ ఫామ్ హౌస్‌లోనే వార్ రూమ్ ఏర్పాటు చేసి ఫోన్లను టాప్ చేశారని ఆరోపిస్తూ డిజిపి రవి గుప్తాకు కాంగ్రెస్ నేతలు ఫిర్యాదు చేశారు.ఇలా ఒకవైపు పోలీసుల విచారణ కొనసాగుతుండగానే నేతలు గత ప్రభుత్వ పెద్దలపై ఫిర్యాదులు చేస్తుండటం విశేషం. వ్యాపారులు, ప్రతిపక్ష నాయకులు వారి కుటుంబ సభ్యులు, ఆఖరికి సొంత పార్టీ నేతల ఫోన్లను సైతం గత ప్రభుత్వ పోలీస్ అధికారులు టాప్ చేశారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే ఇప్పటికే పోలీస్ అధికారుల పాత్ర పై క్లారిటీకి వచ్చిన స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం త్వరలోనే రాజకీయ నాయకుల భరతం పట్టనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఆరోపణలు వస్తున్న నాయకులపై పలుచోట్ల ఫిర్యాదులు వెలువెత్తుతున్నాయి. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తోపాటు, మాజీ మంత్రి కేటీఆర్ మాజీ మంత్రి హరీష్ రావు లు తమ ఫోన్లను టాప్ చేశారంటూ బాధితులు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేస్తున్నారు. ప్రస్తుతం పోలీస్ అధికారుల పాత్రను లోతుగా దర్యాప్తు చేస్తున్న స్పెషల్ టీం వారు ఇచ్చే సమాచారం ఆధారంగా రాజకీయ నాయకులపై ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూడాలి.

## కలెక్టర్లకు 'సుప్రీంకోర్టు' మందలింపు..!



**టీ మీడియా, ఏప్రిల్ 2, న్యూఢిల్లీ :** తమిళనాడులోని ఐదు జిల్లా కలెక్టర్లను సుప్రీంకోర్టు మందలించింది. అక్రమ మైనింగ్ కేసులో ఐదుగురు జిల్లా మెజిస్ట్రేట్లు ఈడీ ఎదుట హాజరుకాలేదు. దాంతో సుప్రీంకోర్టు మందలించింది. ఐదుగురు అధికారులు ఈ నెల 25న ఈడీ ఎదుట హాజరుకావాలని ఆదేశించింది. ఈ మేరకు జస్టిస్ బేలా ఎం త్రివేది, జస్టిస్ పంకజ్ మిట్టల్ నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. అధికారులపై ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. అధికారులకు న్యాయస్థానం, చట్టం, రాజ్యాంగంపై ఏమాత్రం గౌరవం లేనట్లుగా కనిపిస్తోందని పేర్కొంది. ఈ మనస్తత్వం అధికారులను క్లిష్ట పరిస్థితుల్లోకి నెడుతుందని పేర్కొంది. సమన్లపై ఈడీ ముందు హాజరుకావాలని కోర్టు ఆదేశించినప్పుడు.. హాజరుకాలని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. తమిళనాడు ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, అమిత్ ఆనంద్ త్రివేది విచారణకు హాజరయ్యారు. అధికారులు శాంతిభద్రతలు, సామాజిక భద్రతా పథకాల్లో బిజీగా ఉన్నారని కోర్టుకు తెలిపారు. స్పందించిన కోర్టు ఈడీ ఎదుట హాజరుకావాలని.. హాజరుకాకపోవడానికి కారణాలు చెప్పాలని చెప్పింది. ఈడీ ఎదుట హాజరయ్యేందుకు చివరి అవకాశం కల్పిస్తున్నట్లు స్పష్టం చేసింది. వాస్తవానికి వేలూరు, తిరుచిరాపల్లి, కరూర్, తంజావూర్, అరియలూరు జిల్లాల కలెక్టర్లను ఈడీ విచారణకు పిలిచింది. గత ఏడాది నవంబర్ 28న మద్రాస్ హైకోర్టు ఈడీ సమన్లపై స్టే విధించింది. దాంతో ఈడీ సుప్రీంకోర్టును ఆశ్రయించగా ఫిబ్రవరి 27న హైకోర్టు ఆదేశాలపై స్టే విధించింది. అక్రమ మైనింగ్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఈడీ ఎదుట హాజరు కావాలని ఐదుగురు జిల్లా మెజిస్ట్రేట్లకు ఆదేశాలు ఇచ్చింది.

## కేసీఆర్.. పోరంబోకు మాటలు ఆపు

- రూ.1500 కోట్ల ప్రజల సొమ్ము మీ ఖాతాలో ఉంది
- కనీసం రూ100 కోట్లయినా బాధిత రైతులకు పంచు

ప్రతిపక్షం తీరుపై సీఎం రేవంత్ ధ్వజం



**టీ మీడియా, ఏప్రిల్ 2,హైదరాబాద్, బ్యూరో :** కేసీఆర్.. నీ పోరంబోకు మాటలు ఇకనైనా ఆపు.. లేదంటే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తిరస్కరిస్తారు.. అని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హితవు పలికారు. మొన్నటికి మొన్న ఓటమి పాలైనా నీకు బుద్ధి రాలేదా.. అని ప్రశ్నించారు. ప్రజలు ఇప్పుడే నిన్ను నమ్మి స్థితిలో లేరని వ్యాఖ్యానించారు. రూ.1500 కోట్ల ప్రజల సొమ్ము పార్టీ ఫండ్ పేరుతో మీ ఖాతాలో ఉందని గుర్తు చేస్తూ.. అందులోంచి కనీసం రూ.100 కోట్లయినా బాధిత రైతులకు పంచిపెడితే నీది కపట ప్రేమ కాదని తెలిపోతది.. అని రేవంత్ చురకలంటించారు.మంగళవారం రంగారెడ్డి జిల్లాలోని తుక్కుగూడలో నిర్వహించే జనజాతర సభా ప్రాంగణాన్ని సీఎం రేవంత్ రెడ్డి పర్యవేక్షించారు. సీఎం తో పాటు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పరిశీలించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. కేసీఆర్ పదేళ్ల విధ్వంసం పాలనను ప్రజలు మరువలేద అన్నారు. ప్రతిపక్షం తీరుపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్? పార్టీకి ఎంతో ప్రత్యేకమని అన్నారు.జాతీయ మేనిఫెస్టో ప్రకటనకు తెలంగాణను ఎంచుకున్నందుకు ఏఐసీసీ అధినాయకత్వానికి సీఎం కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీకి ఎంతో ప్రత్యేకమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర కల సాకారమైంది సోనియాగాంధీ వల్లేనని పేర్కొన్నారు. ఈనెల 6న ఇక్కడే జాతీయ ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేస్తామని రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వంటి ముఖ్య నేతలంతా వస్తారని వెల్లడించారు. జాతీయ మేనిఫెస్టో ప్రకటనకు తెలంగాణను ఎంచుకున్నందుకు ఏఐసీసీ అధినాయకత్వానికి సీఎం రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు చెప్పారు.రాష్ట్ర నలుమూలల నుంచి లక్షల మంది ఈ సభకు తరలి రావాలని సీఎం పిలుపునిచ్చారు.గతంలో ఆరు గ్యారంటీలను తుక్కుగూడ సభలోనే ఇచ్చామని గుర్తు చేశారు. ఆరు హామీల్లో ఐదింటిని ఇప్పటికే అమలు చేసి చూపించామని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు, సిలిండర్?, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు వంటివి ప్రవేశపెట్టామన్నారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. మహిళలకు ప్రత్యేక గుర్తింపు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీయేనని కొనియాడారు. మహిళా విభాగానికి సంబంధించిన ఏర్పాట్లను సీతక్క, కొండా సురేఖ దగ్గరుండి పర్యవేక్షించాలని ఆదేశించారు.
ఈ సందర్భంగా పదేళ్ల కేసీఆర్ పాలనపై నిప్పులు చెరిగారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో వందేళ్ల విధ్వంసం జరిగిందని సీఎం రేవంత్ ధ్వజమెత్తారు. కేసీఆర్ ఇప్పటికైనా పొలంబాట పట్టడం సంతోషకరమైన విషయమని అన్నారు. పదేళ్ల తర్వాతనైనా రైతులు, వ్యవసాయం ఆయనకు గుర్తుకు వచ్చినందుకు సంతోషకరమైన విషయం అని ఎద్దేవా చేశారు. అధికారం పోయాక, బిడ్డ జైలుకు వెళ్లాక కేసీఆర్‌కు ప్రజలు గుర్తుకు వచ్చారన్నారు. వేల పుస్తకాలు చదివిన కేసీఆర్‌కు వానకాలం ఎప్పుడు వచ్చేది తెలియదా.. అంటూ సీఎం రేవంత్ ప్రశ్నించారు. –

### కాంగ్రెస్ జనజాతర ఏర్పాట్లను పరిశీలించిన రేవంత్

తుక్కగూడలో ఈ నెల ఆరున జరిగే జనజాతర ఏర్పాట్లను స్వయంగా రేవంత్ రెడ్డి పరిశీలించారు. ఈ సభకు ఏఐసీసీ ప్రెసిడెంట్ మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ హాజరుకానున్నారు. అదే రోజున జాతీయ కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో విడుదల చేయనున్నారు. ఈ సభ వేదికగా పార్టీలోకి భారీగా చేరికలు ఉండనున్నాయి. సుమారుగా పది లక్షల మందితో సభ నిర్వహించాలని కాంగ్రెస్ నాయకత్వం భావిస్తోంది. జనసమీకరణ ఏర్పాట్లలో కాంగ్రెస్ నేతలున్నారు. . తుక్కుగూడ సభలో జాతీయ స్థాయిలో కాంగ్రెస్ 5 గ్యారంటీలను ప్రకటించనుంది. తెలంగాణలో 14 ఎంపీ సీట్లే లక్ష్యంగా కాంగ్రెస్ బరిలోకి దిగుతుంది.

## కల్వకుంట్ల కన్నారావు అరెస్ట్

### -భూ కబ్జా కేసులో రిమాండ్



**టీ మీడియా, ఏప్రిల్ 2,ఆదిబట్ల :** ఆదిబట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో భూకబ్జా కేసులో నిందితుడుగా ఉన్న కల్వకుంట్ల కన్నారావును, ఆదిబట్ల పోలీసులు మంగళవారం తెల్లవారు జామున బాలాపూర్ సమీపంలో అరెస్టు చేశారు. తుర్కయాంజల్ మన్నెగూడలో ఓ భూకబ్జా కేసులో మూడు కోట్లకు డీల్ కుదుర్చుకొని, 2.35 కోట్ల రూపాయలు తీసుకొని భూ సెటిల్మెంట్ వ్యవహారంలో కేసు నమోదైన విషయం తెలిసిందే. మార్చి 3 తేదీన కన్నారావుతో పాటు 38 మందిపై కేసు నమోదైంది. ఈ కేసులో నిందితులను ఇప్పటికే పోలీసులు అరెస్టు చేశారు. ఏ3 గా ఉన్న కన్నారావు తప్పించుకుతిరుగుతున్నాడు. భూ కబ్జా కేసు కొట్టివేయాలని హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు కన్నారావు పిటిషన్ ను కొట్టివేసింది. దీంతో కన్నారావు పోలీసులకు దొరక్కుండా తప్పించుకు తిరుగుతున్నాడు. పోలీసులకు పట్టుబడకుండా కేరళ, బెంగళూరు, మాల్దీవులు తిరుగుతూ, 7 సెల్ ఫోన్లు వాడుతూ తప్పించుకు తిరిగాడని సమాచారం. మరో మారు బెయిల్ పిటిషన్ ప్రయత్నంలో హైదరాబాద్ కు వచ్చాడు. బొల్లారంలో అడ్వకేట్ ను కలుసుకోవడానికి సిద్దిపేట నుండి బొల్లారం వస్తున్నారని పోలీసులకు సమాచారం రావడంతో, కన్నరావు, అడ్వకేట్ కలుసుకునే స్థావరాన్ని మార్చుకున్నారు. బాలాపూర్ సమీపంలోని కలుసుకోవాలని అనుకున్నారు. ఈ విషయం పోలీసులకు తెలియడంతో బాలాపూర్ సమీపంలో రెండు బృందాలుగా గస్తీ కాసి ఉన్న పోలీసులు కన్నరావును అరెస్టు చేశారు.

**రిమాండ్**

భూ కబ్జా కేసులో నిందితుడైన కన్నారావును ఆదిభట్ల పోలీసులు రిమాండ్ కు తరలించనున్నారు. మంగళవారం తెల్లవారుజామున అరెస్టు కావడంతో.. ఆరోగ్య పరీక్షల కోసం ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో పరీక్షలు నిర్వహించిన తర్వాత సాయంత్రం వరకు కన్నారావు రిమాండ్ కు తరలించనున్నారు. కన్నారావు పై ఐపిసి 307, 447, 436, 148, 149 సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు.

## డిగ్రీ విద్యార్థిని వైష్ణవి సూసైడ్

### -పరీక్షల్లో ఫెయిల్ అయ్యానని మనస్తాపం



**టీ మీడియా, ఏప్రిల్ 2,పెగడపల్లి:** పరీక్షల్లో ఫెయిల్ అయ్యానని మనస్తాపం చెందిన ఓ విద్యార్థిని నిండు జీవితానికి ముగింపు పలికింది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందుతాగి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ విషాద ఘటన తెలంగాణలోని కరీంనగర్‌లో చోటు చేసుకుంది. తల్లిదండ్రులు, ఎస్సై రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. కరీంనగర్ పెగడపల్లి మండలంలోని మద్దులపల్లి గ్రామనికి చెందిన డిగ్రీ విద్యార్థిని పూసల వైష్ణవి (20) స్థానికంగా ఉన్న ఓ ప్రైవేటు కాలేజీలో డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. ఈ క్రమంలో వైష్ణవి రెండు, మూడో సెమిస్టర్ పరీక్షల్లో రెండు సబ్జెక్టుల్లో ఫెయిల్ అయింది. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైంది. ఆదివారం రాత్రి ఇంట్లో ఎవరూలేని సమయంలో పురుగుల మందు ఆత్మహత్యకు పాల్పడింది. కుటుంబ సభ్యులు గమనించి హుటాహుటీన జగిత్యాల ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలోనే వైష్ణవి మృతి చెందింది. దీంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు. మృతురాలి తండ్రి రాజేశం ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసకుని దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు.

## మరో ఘటన.. విద్యుదాఘాతంతో రైతు మృతి

పొలానికి నీరు పెట్టేందుకు వెళ్లిన ఓ రైతు విద్యుదాఘాతంతో మృతి చెందిన ఘటన లింగాపూర్‌లో సోమవారం (ఏప్రిల్ 1) చోటు చేసుకుంది. సీఐ రాజ్‌కుమార్ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన పిట్టల సంపత్ (36) అనే రైతుకు 20 గుంటల పొలం ఉంది. దీనితోపాటు మరో 2 ఎకరాల పొలం కౌలుకు తీసుకొని వరి సాగు చేస్తున్నాడు. ఈ క్రమంలో రెండు రోజులుగా పొలానికి నీరు పెట్టే విద్యుత్తు మోటారు సరిగ్గా పనిచేయడం లేదు. దీంతో స్విచ్ బోర్డు వద్దకు వెళ్లి ఆఫ్ చేస్తున్న క్రమంలో విద్యుదాఘాతానికి గురయ్యాడు. కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా సంపత్ మార్గం మధ్యంలోనే మరణించాడు. సంపత్ భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

# కాంగ్రెస్ సర్కార్ అలసత్వంతో రాష్ట్రంలో కరువు పరిస్థితులు

- ఎమ్మెల్యే హరీశ్ రావు

**టీ మీడియా, ఏప్రిల్ 2, సిద్దిపేట:**
కేసీఆర్ పొలంబాట పట్టిన తర్వాతే ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు ప్రారంభించిందని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. నిన్న గాయత్రి పంప్ హౌస్ నుంచి వరద కాలువకు నీళ్లు విడుదల చేశారని, కేసీఆర్ వెళ్లడంతో సాగర్ ఎడమ కాలువకు నీళ్లు వదిలారని చెప్పారు. ఇప్పుడు కరీంనగర్ వస్తున్నారని ఎస్సారెస్పీ కాలువకు నీళ్లిచ్చారని తెలిపారు. రైతులను ఆదుకోవాలని, ధాన్యానికి రూ.500 బోనస్, రైతు భరోసా, రైతు రుణమాఫీ హామీలు అమలు చేయాలని కోరుతూ సిద్దిపేట కలెక్టర్‌కు హరీశ్ రావు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. నీరు, విద్యుత్ నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రభుత్వ అసమర్థత వల్ల లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయాయని చెప్పారు. సర్కార్ అలసత్వం వల్ల రాష్ట్రంలో కరువు పరిస్థితులు నెలకొన్నాయని విమర్శించారు. దొంగలు పడ్డ ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్లుగా ప్రభుత్వ చర్యలు ఉన్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. నీళ్లున్నా రైతులకు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగడతామని చెప్పారు. మల్లన్నసాగర్‌లో నీళున్నా.. ఎందుకు విడుదల చేయడంలేదని ప్రశ్నించారు. కూడవెళ్లి వాగుకు 24 గంటల్లోగా నీళ్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే వేలాది మంది రైతులతో మల్లన్న సాగర్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. అవసరమైతే తామే మల్లన్నసాగర్ గేట్లు ఎత్తి నీటిని విడుదల చేస్తామని చెప్పారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెంటనే స్పందించాలన్నారు. కూడవెళ్లి వాగు పరిధిలో 10 వేల ఎకరాలు ఎండిపోయాయని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీని విమర్శించే నైతిక హక్కు కాంగ్రెస్‌కు లేదన్నారు. రైతులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ఒక్కటి నెరవేర్చలేదని విమర్శించారు. దీనిపై చర్చకు తాను సిద్ధంగా ఉన్నాని, కాంగ్రెస్ పార్టీ తరుపున చర్చకు ఎవరొస్తారో రావాలన్నారు. రైతులకు నాణ్యమైన 24 గంటల విద్యుత్ ఇచ్చి, పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 25 వేలు ఇచ్చి భట్టి విక్రమార్క తన చిత్తశుద్ధిని చూపించాలని డిమాండ్ చేశారు.




## గోదాం ఘటనపై సమగ్ర విచారణ చేపడతాం

- ఎమ్మెల్యే మేఘా రెడ్డి
- దగ్ధమైన మార్కెట్ యార్డ్ గోదాంల పరిశీలన



**టీ మీడియా, ఏప్రిల్ 2, వనపర్తి బ్యూరో**
: వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపాలిటీ నడి బొడ్డున గల మార్కెట్ యార్డ్ లో సోమవారం ప్రమాదవశ్యత్తు అగ్నికి దాహం అయినా మార్కెట్ యార్డ్ లోని గోదాములను మంగళవారం వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మేఘారెడ్డి పరిశీలించి, అనంతరం ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో అయన మాట్లాడుతూ ప్రమాదానికి సంబందించిన వివరాలను ఆరా తీశారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులకు త్వరగా మంటలను అదుపులోకి తీసుకు రావాలని కోరారు,ప్రమాదానికి కారణమైన సంఘటన ను సమగ్ర విచారణ చేపడతాం అని ఎమ్మెల్యే అన్నారు. ఎమ్మెల్యే వెంట బ్లాక్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,జిల్లా ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు గంధం రాజశేఖర్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్,మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, జిల్లా యువజన నాయకులు రంజిత్ కుమార్,కౌన్సిలర్ లు అశ్విని సత్యా నారాయణ, అక్కమ్మ,జిల్లా నాయకులు సర్వేష్, రాములు యాదవ్, దయాకర్ రెడ్డి, యుగేందర్ రెడ్డి, టౌన్ ఉపఅధ్యక్షులు సునీల్ కుమార్, మండల నాయకులు నరసింహ నాయుడు, సర్వేష్,, ఎల్లారెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, వినయ్,టౌన్ యూత్ అధ్యక్షులు సాయి గౌడ్,మాజి డైరెక్టర్ రాములు,రామన్ గౌడ్, రంగన్న యాదవ్, శివ సాయి, రజక నరసింహ,,శ్యామ్ సుందర్ గౌడ్, రవీందర్,గుడిసె రమేష్,ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

## సైన్యం వీరుడికి ఘన సన్మానం

**టీ మీడియా, ఏప్రిల్ 2, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా కేంద్రంలోని కొన్నూరు గ్రామనికి చెందిన మహేష్ ముదిరాజ్ సైనికుడు 21 సంవత్సరాలు సైన్యంలో పనిచేసే రిటైర్మెంట్ అయినా సందర్భంగా కొండూరు గ్రామ ప్రజలు బంధువులు ఘన స్వాగతం పలుకుతూ హార్దిక శుభాకాంక్షలు తెలియజేసిన ఆర్ లోకనాథ్ రెడ్డి జడ్పీ చైర్మన్, చిన్న రాములు ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు, జై జవాన్ సేవా సమితి అధ్యక్షులు ఉందే కోటి కౌసల్య అంజి, నాగనమోని నాగమ టీచర్, రేణుక డాక్టర్ లతీఫ్, షాగాపూర్ బుచ్చన్న, పుట్ట బాలరాజ్, సంఘన మౌని రాము, రైటర్ రమేష్, రమేష్ టీచర్ పాల్గొన్నారు,



## రామగుండం పోలీస్ కమీషనరేట్‌లో సైబర్ క్రైమ్ పోలీస్‌స్టేషన్ ప్రారంభించిన సీపీ

**టీ మీడియా, ఏప్రిల్ 2, గోదావరిఖని టౌన్ :**
సైబర్ మోసగాళ్ల చేతిలో మోసపోయిన బాధితుల వెలుసుబాటు కోసం బాధితులు నేరుగా ఫిర్యాదు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తూ రామగుండం కమిషనరేట్‌లోనే ప్రత్యేక సైబర్ పోలీస్ స్టేషన్‌ను మంగళవారం రామగుండం కమీషనరేట్ లో రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్.(ఐజి) అధికారులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు, బాధితులకు సత్వర సేవలు అందించేందుకు రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో ప్రత్యేకంగా సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ప్రారంభించడం జరిగింది. అని సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో పర్యవేక్షక అధికారిగా ఏసీపీ వెంకటరమణ,ఇన్‌స్పెక్టర్ కృష్ణ మూర్తి,01 హెచ్‌సీలు, 07 మంది కానిస్టేబుళ్లు ఉంటారు.ఈ బృందం సైబర్ బాధితులకు సత్వర సహాయం అందించడం, సైబర్ క్రైమ్ కేసులు నమోదు చేయడం, దర్యాప్తు చేయడం, నేరస్థులను అరెస్టు చేయడం జరుగుతుంది అన్నారు.ఈ స్టేషన్‌లో రూ.లక్ష నుంచి అంతకన్నా ఎక్కువగా సైబర్ నేరాలకు గురైతే ఫిర్యాదు చేసేందుకు అవకాశం ఉంటుంది. బాధితులు చేసిన ఫిర్యాదుపై ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేస్తామని, రూ.లక్ష కన్నా తక్కువగా ఉన్న సైబర్ నేరాలపై బాధితులు సంబంధిత పోలీస్ స్టేషన్‌లోనే ఫిర్యాదు చేయవచ్చని సైబర్ క్రైమ్ సీపీ తెలిపారు. సైబర్ మోసానికి గురైన వెంటనే బాధితులు 1930కి కాల్ చేయడం లేదా %ఘుఘు.ఘుఎవతీఘతీఱఎవ. స్త్రశీజ.ఱఅ% పోర్టల్‌లో ఫిర్యాదు చేయొచ్చని వివరించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు, సైబర్ క్రైమ్ ఏసీపీ వెంకటరమణ, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు, సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఇన్స్పెక్టర్ కృష్ణ మూర్తి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్స్, సైబర్ పిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.






## మండల పరిషత్ సర్వసభ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న డా.జిల్లెల చిన్నారెడ్డి

- రాష్ట్ర ప్రణాళిక బోర్డ్ వైస్ చైర్మన్

**టీ మీడియా, ఏప్రిల్ 2, వనపర్తి బ్యూరో :**
ఖిల్లా ఘణపురం మండల పరిషత్ సర్వసభ సమావేశానికి హాజరైన రాష్ట్ర ప్రణాళిక బోర్డు వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లల చిన్నారెడ్డి మాట్లాడుతూ తాగునీటి పైన మండలంలో అన్ని గ్రామాలలో ప్రజలకు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగింది. ప్రజలకు ఈ కార్యక్రమంలో తాగునీటి సమస్య లేకుండా చూసుకోమని అధికారులకు ఆదేశించడం జరిగింది. మండల పరిషత్ ఆవరణంలో వివిధ గ్రామాలకు వెళ్లి వచ్చిన కార్యకర్తలు నాయకులు రాష్ట్ర ప్రణాళిక బోర్డు వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డికి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయకుమార్, జిల్లా వికలాంగుల కమిటీ అధ్యక్షుడు గంజాయి రమేష్, జిల్లా డాక్టర్ సేల్ అధ్యక్షులు నరేందర్ గౌడ్, ఎం దేవన్న యాదవ్, జిల్లా మత్స్యకార కమిటీ ఉపాధ్యక్షుడు నరేందర్, మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మున్నూరు జయకర్, టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చిట్యాల లింగస్వామి, అప్పరెడ్డిపల్లి కృష్ణయ్య యాదవ్, ఎంపీటీసీ మల్లేష్, గోవిందు నాయక్, మామిళ్ళ అనిల్ కుమార్ యాదవ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు యాదయ్య, అజీమ్, మామిడిమడ దశరథం, రుక్కనపల్లి నరేష్, వంశీ, అజీమ్, తదితర కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## గోదాముల భద్రతపై ప్రభుత్వం సమీక్ష చేయాలి

- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

**టీ మీడియా, ఏప్రిల్ 2, వనపర్తి బ్యూరో :**
పేబ్బేర్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందుగల గోధాము నిన్న జరిగిన అగ్నిప్రమాదంలో కాలిపోవడం జరిగింది. ఇట్టి గోధామును స్థానిక నాయకులతో కలిసి మాజీ మంత్రివర్యులు నిరంజన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాము అగ్నికి ఆహుతి అవ్వడం దురదృష్టకరం అని అన్నారు. రైతుల ప్రయోజనాల కోసం కోట్ల రూపాయల వెచ్చించి గత కె.సి.అర్ ప్రభుత్వం గోదాములు నిర్మించింది అని ఇట్టి గోదాముల భద్రతపై ప్రభుత్వం సమీక్ష జరిపి భద్రత కోసం చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు.గత కొద్దిరోజులు క్రితం చిన్నంబావి మండలం పెద్దదగడ గోదాములో ధాన్యం చోరీ జరగడం జరిగిందని అన్నారు. కాబట్టి ప్రభుత్వం భద్రతపై వెంటనే దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేశారు. నిరంజన్ రెడ్డి వెంట గట్టు యాదవ్,ఛైర్మెన్, వైస్ చైర్మన్ ఎద్దుల. కరుణశ్రీ, కర్రేస్వామీ,గౌని.కోదండ రామిరెడ్డి,వనం.రాములు,దిలీప్ కుమార్ రెడ్డి,పి.రమేష్ గౌడ్,కురుమూర్తి యాదవ్, నందిమల్ల.అశోక్ ఉన్నారు.

## నా గెలుపుతో బహిష్కరణకు దీటైన సమాధానం ఇస్తా

- టీఎంసీ నేత మహువ మొయిత్ర

**టీ మీడియా, ఏప్రిల్ 2, న్యూఢిల్లీ :**
రానున్న లోక్‌సభ ఎన్నికల్లో కృష్ణానగర్ స్థానం నుంచి భారీ ఆధిక్యంతో గెలుపొందుతానని టీఎంసీ నేత మహువ మొయిత్ర ధీమా వ్యక్తం చేశారు. గత ఏడాది లోక్‌సభ నుంచి తనను బహిష్కరించే కుట్రతో పాటు ప్రశ్నకు నగదు కేసులో కేంద్ర దర్యాప్తు ఏసజెన్సీలచే దాడులు, సమన్లు జారీ చేసి తన ప్రతిష్టను దెబ్బతీసిన వారికి ఎన్నికల్లో తన విజయం దీటుగా బదులిస్తుందని ఆమె పేర్కొన్నారు. రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్యానికి చరమగీతం పాడేందుకు బీజేపీ ఎన్ని ప్రయత్నాలు చేసినా, ఫాసిస్టుల చేతిలో బలికాని గొప్ప దేశంగా భారత్ నిలుస్తుందని ఆమె అన్నారు. సీబీఐ, ఈడీ కాషాయ కూటమి రాజకీయ ఏజెంట్లుగా వ్యవహరిస్తున్నాయని ఆమె మండిపడింది. కాగా, గత ఏడాది మహువ మొయిత్రను లోక్‌సభ నుంచి బహిష్కరించిన క్రమంలో టీఎంసీ ఆమెను తిరిగి అదే కృష్ణానగర్ స్థానం నుంచి బరిలో నిలిపింది. కృష్ణానగర్ నియోజకవర్గంలో ఆమె విస్తృతంగా పర్యటిస్తూ ప్రచార కార్యక్రమాలను వేగవంతం చేశారు.



## ఎపిలో ముగ్గురు ఐఎఎస్, ఆరుగురు ఐపిఎస్ లపై ఈసి వేటు

**టీ మీడియా, ఏప్రిల్ 2, అమరావతి :**
ఎపిలో ముగ్గురు ఐఎఎస్, ఆరుగురు ఐపిఎస్ లపై ఈసి వేటు వేశారు.. కృష్ణా జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, అనంతపురం కలెక్టర్ ఎం.గౌతమి, తిరుపతి కలెక్టర్ లక్ష్మీషాలను వెంటనే బదిలీ చేయాలని ఈసి అదేశాలు జారీ చేశారు.. అలాగే ప్రకాశం, పల్నాడు, చిత్తూరు, అనంతపురం, నెల్లూరు ఎస్పీలపై కూడా బదిలీ వేటుపడింది.. ఈ అధికారులను ఎన్నికలతో సంబంధం లేని పోస్టుల్లోకి బదిలీ చేయాలని రాష్ట్ర సీఇఓ కు ఆదేశాలు జారీ చేసింది ఎన్నికల సంఘం. అలాగే ఆయా జిల్లాల ఎస్పీల పోస్టులకు ప్యానల్ పంపాలని కోరింది. బదిలీ అయిన వారిలో చిత్తూరు ఎస్పీ జాషువా, ప్రకాశం ఎస్పీ పరమేశ్వరరెడ్డి, నెల్లూరు ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి, పల్నాడు ఎస్పీ రవిశంకర్ రెడ్డి, అనంతపురం ఎస్పీ అంబురాజన్ లు ఉన్నారు. కాగా గుంటూరు రేంజ్ ఐజి పాలరాజు ను కూడా బదిలీ చేశారు.




## ఎంపిపిపై వీగిన అవిశ్వాసం..

- సభ్యులు హాజరుకాకపోవడంతో తానే కొనసాగనున్న ఎంపీపీ

**టీ మీడియా, ఏప్రిల్ 2, జిన్నారం :**
జిన్నారం కాంగ్రెస్ ఎంపిపి రవీందర్ గౌడ్ పై బి, ఆర్ఎస్, ఎంపిటీసీలు పెట్టిన అవిశ్వాసం విగిపోయింది. సంగారెడ్డి రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ వసంత కుమారి ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు ఎంపిపి కార్యాలయంలో అవిశ్వాసం పై సమావేశం ఏర్పాటు చేయగా, కాంగ్రెస్, భారాస ఎంపిటీసీలు గైర్హాజరు అయ్యారు. దీనితో ఎంపిటీసీలు ఎవరు రానందున, అవిశ్వాసం విగిందని సంగారెడ్డి రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్, వెల్లడించారు. మొత్తం మీద భారాస ఎంపిటీసీలు పెట్టిన అవిశ్వాసం వీగడంతో ప్రస్తుతం, కొనసాగుతున్న రవీందర్ గౌడ్, మళ్లీ ఎంపిపిగా కొనసాగనున్నారు.



## రైతులకు పంటనష్టం ధాన్యం కొనుగోలుపై బోనస్ ఇవ్వాలి

- అడిషనల్ కలెక్టర్ కి వినతిపత్రం అందజేసిన బీఅర్ఎస్

**టీ మీడియా, ఏప్రిల్ 2, వనపర్తి బ్యూరో :**
రాష్ట్ర బి.అర్. యస్ పార్టీ పిలుపు మేరకు రైతులకు పంటనష్టం ఇవ్వాలని, ధాన్యం కొనుగోలుపై 500 బోనస్ ఇవ్వాలని అడిషనల్ కలెక్టర్ కి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు గట్టు యాదవ్, పి.రమేష్ గౌడ్, కురుమూర్తి యాదవ్, మాణిక్యం, నందిమల్ల.అశోక్, విజయ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కరువు తీసుకొచ్చిందని 100 రోజులలో 15 లక్షల ఏకరాలలో పంటనష్టం జరిగి 200మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు అని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఏకారానికి పంటనష్టం క్రింద 25000వేల రూపాయలు, ధాన్యం కొనుగోలుపై 500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సమితి నాయకులు తిరుపతయ్య,రవిప్రకాష్ రెడ్డి, జాతృనాయక్, దేవర్ల నరసింహ, రఘువర్దన్ రెడ్డి,మాధవ్ రెడ్డి, ధర్మానాయక్, రంగారెడ్డి, కౌన్సిలర్స్ లక్ష్మినారాయణ, నాగన్న యాదవ్, కంచె.రవి, సయ్యద్. జమీల్, సూర్య వంశం. గిరి, జోహేబ్, యస్.గోపాల్,సునీల్ వాల్మీకి, ఖాదర్ష,శంకర్, లొకాజి,మోహన్ యాదవ్, కొమ్ము.శ్రీను, మద్రికుంట శ్రీను,తోట.శ్రీను పాల్గొన్నారు.



## దళిత బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్


- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**టీ మీడియా, ఏప్రిల్ 2, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు మంగళవారం బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న 315 వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మొగల్ పాలకుల పెత్తనానికి, పాలనకు వ్యతిరేకంగా దళిత బహుజనులను తమ నాయకత్వంలో ఏకం చేసి రాజ్యాధికార పోరాటాన్ని కొనసాగించిన దళిత బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.సర్దార్ సర్వాయి పాపన్న 315వ వర్ధంతి సందర్భంగా వనపర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొరలు, భూస్వాముల ను ఎదుర్కోవడానికి మొదటగా తన సొంత ధనాన్ని ఖర్చు పెట్టి ఆయుధాల్ని సమకూర్చడానికి అణగారిన కులాలను ఐక్యం చేసి సైనికులుగా మలుచుకున్నాడు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ నాయకత్వంలో దళిత బహుజనులు ఐక్యంగా నిలిచి భూస్వాముల మీద పోరాటం చేసి విజయం సాధించారని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చీర్ల చందర్ , కౌన్సిలర్లు జయసుధ మధు గౌడ్, లక్ష్మీ రవి యాదవ్, చీర్ల సత్యం సాగర్, విభూది నారాయణ, వెంకటేష్, పుట్టపాకల మహేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్కాకుల సతీష్, సత్య శీలా రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**టీ మీడియా, ఏప్రిల్ 2, తిరుమల :**
తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో మంగళవారం ఉదయం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం వేడుక అంగరంగవైభవంగానిర్వహించారు. ఉగాది పండుగ సందర్భంగా ఉదయం ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కాగా ఈ శుద్ధి కార్యక్రమాన్ని నాలుగు గంటల పాటు నిర్వహించారు. శుద్ధి కార్యక్రమం అనంతరం భక్తులను దర్శనానికి అనుమతించారు. ఇక ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సంవత్సరానికి నాలుగు సార్లు తిరుమల శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వర్ తిరుమంజనం జరుగుతుందని తెలిపారు. రానున్న ఉగాది పండుగ సందర్భంగా ఉద్యోగస్తులు,అధికారులు అందరూ కూడా కోయిల్ ఆళ్వర్ తిరుమంజనంలో స్వామివారితో కలిసి పాలుకొనడం జరిగిందని పేర్కొన్నారు. అందులో తాను కూడా పాలుకొనడం చాలా ఆనందయకం అన్నారు. ముందుగా గర్భాలయం, ఉప ఆలయాల గోడలకు ముప్పు వాటిల్లకుండా సుగంధభరితమైన పరిమళ ద్రవ్యాలతో ప్రోక్షణం చేసినట్టు తెలిపారు. కాగా, వేకువజామున స్వామివారికి తిరుప్పావై నివేదించిన అనంతరం శ్రీవారి మూలవిరాట్టును పట్టు పరదాతో కప్పి వేసినట్లు తెలిపారు.




## భాజపాను వీడుతున్న నాయకులు

**టీ మీడియా, ఏప్రిల్ 2, వనపర్తి బ్యూరో :**
ఆత్మకూరు పట్టణంలోని భారతీయ జనతా పార్టీలో పనిచేసిన తాండూర్ సుదర్శన్ శెట్టి మాజీ మండల అధ్యక్షులు సూచన మేరకు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. గతంలో భాజపా నుంచి పదో వార్డ్ కౌన్సిలర్ గా తాండూర్ కిషోర్ భార్గవిని పోటీ చేయించడం జరిగింది. పార్టీలో సమన్వయం లేకపోవడంతో మాజీ మండల అధ్యక్షులు ఎండి రహమతుల్లా సలహా మేరకు మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. రానున్న రోజుల్లో పార్టీకి తన వంతు కృషి చేస్తానని తాండూర్ సుదర్శన్ శెట్టి తెలిపారు.



## అయోధ్యకు పట్టు వస్త్రాలు సమర్పించిన పద్మశాలీయులు

**టీ మీడియా, ఏప్రిల్ 2, వనపర్తి బ్యూరో :**
అమరచింత పట్టణ వాస్తవ్యులైన సాక రమేష్ కుటుంబ సభ్యులు అయోధ్య రామయ్య కు పట్టు వస్త్రాలు సమర్పించారు. రామయ్యకు ధోతి కండువా అదే విధంగా భక్త ఆంజనేయ స్వామికి ధోతి కండువా రామయ్య వాహనమైన గరుడకు పట్టు వస్త్రాలు సమర్పించారు. మంగళవారం నాడు అయోధ్య రామయ్యను దర్శించుకుని అయోధ్య తీర్థ క్షేత్ర ట్రస్ట్ చైర్మన్ చంపత్ రాయ్ కు పట్టు వస్త్రాలను అందించడం జరిగింది. ఈ విధంగా రామయ్యకు పట్టు వస్త్రాలు సమర్పించడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్లు సాక రమేష్ కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.



## పాత బస్టాండ్ పున ప్రారంభం ఒక చారిత్రాత్మక విజయం

- త్వరలో ప్రారంభం చేయాలి
- అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్

**టీ మీడియా, ఏప్రిల్ 2, వనపర్తి బ్యూరో :**
చైనా బజారు తీసివేయాలని అధికారులు ఉత్తర్వులు జారీ చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ కష్టపడ్డ ప్రతి ఒక్కరికి ధ న్య వా దా లు తె లు పు కుం టు న్నా ము. ఐక్యవేదిక.రాజారామేశ్వరరావు ప్రజల కోసం బస్టాండ్ కై ఇచ్చిన స్థలాన్ని కొందరు అక్రమించగా దానిపై గత మూడు సంవత్సరాలుగా పోరాటం చేసి విజయం సాధించిన అఖిలపక్ష ఐక్యవేదిక. గత ప్రభుత్వంలో మాజీ మంత్రి దిగి వచ్చి ప్రారంభం చేస్తానని చెప్పడంతో ఒక కొలిక్కి వచ్చింది తరువాత ఎలక్షన్లు వచ్చినయ్ ఇప్పుడున్న ప్రభుత్వం దాన్ని ముందుకు తీసుకువచ్చి ప్రజలకు మేలు చేస్తున్నందున దీనిపై శ్రమించిన ప్రతి ఒక్కరికి చేతులెత్తి ధన్యవాదాలు తెలుపుతున్నాము. రానున్న రోజులలో వనపర్తికి పాత బస్టాండు ఒక మైలు రాయి అవుతుందని ఈ సందర్భంగా ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సతీష్ యాదవ్, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సభ్యులు గంధం నాగరాజు, గోపాల్ , వైశాలి హోటల్ ప్రభాకర్ రెడ్డి, రాములు, పాష, శివకుమార్, గంధం శ్రీను, గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఆన్‌లైన్ జూదం కోసం రైతుల సొమ్ము స్వాహా..

## -రూ. కోట్లు మాయం చేసిన పోస్ట్ మాస్టర్!




**టీ మీడియా, ఏప్రిల్ 2,ఆదిలాబాద్ బ్యూరో :** పోస్ట్ ఆఫీస్‌లో కోటి రూపాయలకు పైగా పత్తి రైతుల సొమ్మును పక్కదారి పట్టించిన కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. అక్రమ దారిలో కాజేసిన ఐపీపీబీ మేనేజర్ విజయ్ జాదవ్ కేసులో తవ్విన కొద్ది అసలు బండారం బయటపడుతోంది. అమాయకులైన రైతులను బురిడి కొట్టించి, రైతుల జాబ్ కార్డ్ ఖాతాల్లోని లక్షల సొమ్మును అప్పనంగా కాజేశాడు. ఈ కేసులో మేనేజర్ కు సహకరించిన పోస్ట్ ఆఫీస్ లోని మరో ఉద్యోగిన పోలీసులు అరెస్ట్ చేశారు.

పోస్ట్ ఆఫీస్ లో అవుట్ సోర్సింగ్ ఉద్యోగిగా పని చేస్తున్న మేనేజర్ విజయ్ బంధువైన చౌహాన్ పురుషోత్తంను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రైతుల డబ్బులను దారి మళ్లించి అక్రమాలకు పాల్పడ్డ ఐపీపీబీ మేనేజర్ విజయ్ జాదవ్ కు పురుషోత్తం సహకరించినట్లు తేలింది. దీంతో ఏ-2 నిందితుడిగా అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు పోలీసులు. పురుషోత్తం అకౌంట్ నుండే రూ. 15 లక్షలకు పైగా రైతుల డబ్బులు లావాదేవీలు జరిగినట్టు పోలీసులు గుర్తించారు. కేంద్ర ప్రభుత్వం సీసీఐ ద్వారా రైతులకు రావాల్సిన డబ్బులను జాబ్ కార్డ్‌లో జమ చేయగా, ఆ డబ్బులను అక్రమ దారిలో వీరిద్దరు కలిసి మాయం చేసినట్టు పోలీసులు తేల్చారు.

ఈ ఇద్దరే కాదు పత్తిరైతులను నిండా ముంచిన ఈ కేసులో కిలాడీ మేనేజర్ విజయ్ భార్య, మామ కూడా నిందితులే అని పోలీసులు తేల్చారు. మార్చి 22న కోర్ట్ లో లొంగిపోయిన నిందితుడు విజయ్ జాదవ్ ను పోలీసులు కస్టడికి తీసుకుని తమదైన స్టైల్ లో విచారించగా సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. కోటికి పైగా రైతుల డబ్బులను అక్రమ మార్గంలో తన కుటుంబ సభ్యుల అకౌంట్లలోకి మళ్లించి ఆ డబ్బుతో భార్య, మామకు చెందిన బంగారాన్ని బ్యాంక్ నుండి తాకట్టు విడిపించినట్టు తెలుస్తోంది. దాదాపు రూ. 50 లక్షలతో ఆన్‌లైన్ జూదం ఆడిన ఆదిలాబాద్ పోస్ట్ ఆఫీస్ మేనేజర్ విజయ్ జాదవ్.. రూ. 40 లక్షలకు పైగా జూదంలో పోగొట్టుకున్నట్టు తెలుస్తోంది.నిందితుడు.. విజయ్ మామ జాదవ్ నందులాల్ ఇంద్రవెల్లి పోలీసు స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తుండగా.. నిందితుడు విజయ్ భార్య మహేశ్వరి టీచర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ ఇద్దరికి చెందిన 24 తులాల బంగారాన్ని కెనరా బ్యాంకులో తాకట్టు పెట్టి రూ. 9 లక్షలు తీసుకున్నాడు విజయ్. ఆ వచ్చిన డబ్బుతో ఆన్‌లైన్ జూదం ఆడిన నిందితుడు ఆ డబ్బులు పోవడంతో రైతుల డబ్బులను వినియోగించి బ్యాంకులోని మామ, భార్య పేరిట తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించాడు. నగలను బ్యాంకు నుంచి విడిపించుకోవటానికి రైతుల డబ్బులు వాడుకోవటం, ఈ అక్రమాల గురించి మామ నందులాల్, భార్య మహేశ్వరికి పూర్తి సమాచారం ఉన్నా%ా% అడ్డు చెప్పకుండా విజయ్ కు సహకరించారని గుర్తించారు పోలీసులు. ఈ ఇద్దరిని సైతం కేసులో నిందితులుగా చేర్చారు. అయితే ఈ ఇద్దరు పరారీలో ఉన్నట్టు సమాచారం.పోలీసు కస్టడీలో ఉన్న నిందితుడు విజయ్ జాదవ్ వద్ద నుండి రైతుల డబ్బులను మాయం చేసేందుకు ఉపయోగించిన ల్యాప్‌టాప్, ఛార్జర్లు, మూడు సెల్ ఫోన్లు , ఆరు క్రెడిట్ కార్డులు, ఒక డైరీ, ఒక ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. అయితే మేనేజర్ ను నమ్మి నిండా మునిగిన రైతులు మాత్రం అసలు ఈ డబ్బులు తిరిగొస్తాయోరావో అంటూ కన్నీరుమున్నీరవుతున్నారు.

## సైబర్ బాధితులకు అందుబాటులోకి మెరుగైన సేవలు

- సైబర్ వారియర్స్ కు ఫోన్లు, సిమ్ కార్డులను అందజేసిన
- జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి



**టీ మీడియా, ఏప్రిల్ 2, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ రక్షిత కె మూర్తి సైబర్ నేరాల కట్టడికి జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లలో సైబర్ నేరాల పట్ల ప్రత్యేక శిక్షణను పొంది సైబర్ వారియర్స్ గా నియమింపబడిన సిబ్బందికి ఫోన్లు, సిమ్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి పోలీస్ స్టేషన్కు ఒక్కో సైబర్ వారియర్ చొప్పున 16 మందిని నియమించడం జరిగిందని తెలియజేశారు. సైబర్ వారియర్స్ గా శిక్షణ పొంది పోలీస్ స్టేషన్లో పనిచేసే సిబ్బందికి ప్రత్యేకంగా ఒక ఫోన్ నెంబర్ ఉంటుందని తెలియజేసారు. సైబర్ నేరాల బారిన పడిన ప్రజలు వెంటనే 1930 కి కాల్ చేయడం గానీ,ఎన్సీఆర్పి పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయడం గానీ చేయాలన్నారు.బాధితులు ఫిర్యాదులను నమోదు చేసుకుంటేనే గుర్తించడం సులువవుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. సైబర్ నేరాలకు గురైన బాధితులకు మెరుగైన సేవలు అందించేందుకే సైబర్ వారియర్స్ ను పోలీస్ శాఖ తరపున ప్రతి పోలీస్ స్టేషన్లో నియమించడం జరిగిందని తెలిపారు.సైబర్ నేరాల బారిన పడిన ఫిర్యాదు చేసిన బాధితుడికి సంబంధిత పోలీస్ స్టేషన్లో నియమింపబడిన సైబర్ వారియర్ ద్వారా తమ అప్లికేషన్ స్టేటస్ ను ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చని తెలియజేసారు. కావున జిల్లా ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైబర్ క్రైమ్స్ ఇన్చార్జి డీఎస్పీ శ్రీ రత్నం, సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ శ్రీ శ్రీను, సైబర్ వారియర్స్ పాల్గొన్నారు.

## పేరుకేమో అరటి గెలలు, లోపల అక్రమంగా కలప రవాణా



**టీ మీడియా, ఏప్రిల్ 2, మహానంది:** అక్రమార్జనకు అలవాటు పడిన కొందరు వ్యక్తులు అధికారులతో పాటు ప్రజల కల్లు గప్పి బొలెరో వాహనంలోని ముళ్ళకంప రకానికి చెందిన నగిరి చెట్లను నరికి రెండు అడుగుల ముక్కలను సంచిలో నింపి ఉంచారు. ఎవరికి అనుమానం రాకుండా ఉండేందుకు వాటిపైన ఎండిపోయిన అరటి గెలలను వాటిపై వేశారు. మహానంది మండలం గోపవరం గ్రామ సమీపం నుంచి ఈ బొలెరో వాహనం అతివేగంగా వెళ్లడం గమనించిన అటవీశాఖ సిబ్బంది వెంబడించారు. సోమవారం అర్ధరాత్రి పన్నెండు గంటల 30 నిమిషాలకు నంద్యాల నుంచి కర్నూలుకు వెళ్లే రహదారిలోని కుందునది వంతెన పైకి చేరుకునే లోపు చలమ రేంజ్ అధికారి ఈశ్వరయ్య, మొబైల్ పార్టీ డిఆర్ఓ నాగేంద్ర నాయక్, ఎఫ్ ఎస్ ఓ ఎల్లమ్మ అదుపులోకి తీసుకున్నారు. నల్లమల అడవి ప్రాంతంలోని చలమ రేంజ్ పరిధిలో నుంచి వాహనం వెళ్లినట్టు గుర్తించారు. బొలెరో వాహనంతోపాటు, నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఈ వాహనాన్ని మహానంది మండలం ఆర్ఎస్ గాజులపల్లె డిపోకు తరలించారు.

## కొంగు పట్టి అర్ధిస్తున్నా -ఆదరించి గెలిపించండి : సుగుణ



**టీ మీడియా, ఏప్రిల్ 2,జన్నారం:** ఆడబిడ్డనూ .! కొంగు పట్టి అర్ధిస్తున్న ఆదరించి గెలిపించండి.! అభివృద్ధి చేసి చూపిస్తానని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ వేడుకున్నారు. మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని మందపల్లి గ్రామంలోని ఫంక్షన్ హాల్ లో (మంగళవారం) మధ్యాహ్నం మండల స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ, తాను పల్లెల నుంచి వచ్చినాని, పల్లె జనం కష్టసుఖాలు తెలుసుఅని ఆమె అన్నారు.తాను 1995 సంవత్సరంలో మండలంలోని మురిమడుగు నుంచి ఎంపీటీసీగా కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచి పని చేసిన అనుభవం ఉందని, ఆ తర్వాత టీచర్ అయి ఉద్యోగరీత్యా టీచరుగా పనిచేసి మళ్లీ, ప్రజాసేవే ధ్యేయంగా రాజకీయాల్లోకి వచ్చానని ఆమె అన్నారు. ఒక మహిళగా కాంగ్రెస్ పార్టీ తనను ఆదరించి ఎంపీ టికెట్ ఇచ్చిందని ఆమె తెలిపారు. పార్టీలకతీతంగా తనకు ఓట్లు వస్తాయని, ఇప్పటికీ అన్ని పార్టీల నుంచి తనకు చాలామంది టచ్ లో ఉన్నారని ఆమె స్పష్టం చేశారు. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడుమ బొజ్జు అన్నతో కలిసి తాను నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దానని ఆమె చెప్పారు.ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు ఎం.రాజశేఖర్, సుభాష్ రెడ్డి, ఇసాక్, మోహన్ రెడ్డి, ఎం.రాజన్న, పంకజ, భూమన్న యాదవ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముజఫర్ అలీ ఖాన్, నేతలు సుధాకర్ నాయక్, పసివుల్లా, రియాజ్, లక్ష్మీనారాయణ, నందు నాయక్, సతీష్, అల్లం రవి, లక్ష్మణ్, లక్ష్మి,రాకేష్ అజ్మత్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో యువనేత - ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్ జిల్లెల ఆదిత్య రెడ్డి



**టీ మీడియా, ఏప్రిల్ 2, వనపర్తి బ్యూరో :** వనపర్తి పట్టణంలోని 7 వ వార్డులో ఉన్న ముస్తఫా మజీద్ లో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు యాదవ్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథి గా ఏఐపీసీ స్టేట్ కోఆర్డినేటర్ జిల్లెల ఆదిత్య రెడ్డి పాల్గొన్నారు. మజీద్ పెద్దలు శాలువాతో జిల్లెల ఆదిత్య రెడ్డి కి సన్మానం చేయడం జరిగింది. మజీద్ ఇమామ్ ను, ముస్లిం పెద్దలను ఆదిత్య రెడ్డి, కదిరే రాములు కాంగ్రెస్ నాయకులు శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మండల అధ్యక్షులు పెంటన్న, కాంగ్రెస్ నాయకులు రామేశ్వర్ రెడ్డి,బాబా, అసిఫ్, అబ్దుల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు దివాకర్, రోహిత్,నరసింహ, బాలరాజు, రఘు,రాము, చరణ్,రఘు యాదవ్, కుమార్, మహేష్,కుమార్, మౌలాలి,ఖాజా పాల్గొన్నారు.

## గిరిజనులకు వాహనాలపై రాయితీ కొనసాగించాలి



**టీ మీడియా, ఏప్రిల్ 2, వనపర్తి బ్యూరో :** మాజీ పార్లమెంట్ సభ్యులు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి డా. మల్లు రవి ని, వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డిని కోరిన సేవలాల్ సేన అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్, ఎంపీపీ శంకర్ నాయక్, బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు శివనాయక్ యూత్ కాంగ్రెస్ నాయకులు అరవింద్ నాయక్. యధావిధిగా కొనసాగించాలని ప్రభుత్వము ఉత్తర్వులు జారీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీల అభివృద్ధి కోసం ఉపాధి కల్పన దృష్టిలో ఉంచుకొని వాహనాలపై రాయితీ 45 శాతం మహిళలకు 35% పురుషులకు అందించింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఈ స్కీంను ఏప్రిల్ నుంచి పరిశ్రమల శాఖ ద్వారా కాకుండా ఎస్సి,ఎస్టీ కార్పొరేషన్ ద్వారా పొందాలని ఉత్తర్వులు ఇచ్చింది. ఆ ఉత్తర్యులు నిలిపివేస్తూ మంగళవారం ప్రభుత్వం ఉత్తర్వులు అందజేసింది. దీనిపై సేవలాల్ సేన అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్, ఎంపీపీ శంకర్ నాయక్, బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు శివనాయక్ డా.మల్లురవి ని కలిసి ఈ స్కీం కంటిన్యూ చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన ఆయా శాఖ అధికారులతో మాట్లాడి వాహనాల రాయితీ కొనసాగించాలని కోరారు.

## అడ్మిషన్ల కోసం ఉపాధ్యాయులను తిప్పుతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి - దయానంద్



**టీ మీడియా, ఏప్రిల్ 2, వనపర్తి బ్యూరో :** విద్యార్థులకు విద్యను అందించడం కన్నా వ్యాపారమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రైవేట్ పాఠశాలల పై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కాంటెస్టడ్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్ కోరారు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు అడ్మిషన్ల కోసం ఉపాధ్యాయులను ఇల్లిల్లూ తిప్పుతూ.. ఉపాధ్యాయ వృత్తిని అగౌరవ పరుస్తున్నారు. ఉపాధ్యాయులకు అడ్మిషన్ల టార్గెట్ పెట్టి, జీతాలు ఇవ్వమని మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ప్రైవేట్ పాఠశాలల్లో 80 శాతానికి పైగా మహిళా ఉపాధ్యాయులు పని చేస్తున్నారని వారి బాధలు వర్ణనాతీతం. వసంత పంచమి నాడు మొదలైన ఈ అడ్మిషన్ల వేట జూన్ వరకు కొనసాగుతోంది. మండుటెండలో రోడ్ల వెంట ఇల్లిల్లూ తిరిగి విద్యార్థులను వారి పాఠశాలలో అడ్మిషన్ చేయించే బాధ్యత మీదే అంటూ యాజమాన్యాలు హుకుం జారీ చేస్తున్నారు. చేయకపోతే ఉద్యోగం ఉండదు, ఇంక్రిమెంట్లు ఉండవు, జీతాలు ఇవ్వమనీ బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఈ ప్రచారంలో ఉపాధ్యాయులు ఎన్నో అవమానాలకు గురౌతున్నారు, వడదెబ్బ తగిలి నందిగామ చెందిన ఓ ప్రవేట్ ఉపాధ్యాయుని స్వరూప రాణి (40) వయస్సు మృతి చెందిన సంఘటన చాలా భాదాకరం. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయులను నేడు రోడ్ల వెంబడి, ఇల్లిల్లూ తిప్పుతూ మార్కెటింగ్ ఏజెంట్ల లాగా తయారు చేసి పైశాచిక ఆనందం పొందుతున్నారని తమ దృష్టి కి వచ్చిందని యాజమాన్యాలు. ఇప్పటికైనా యాజమాన్యాలు ఇలాంటి ప్రచారాలను చేయకుండా ఉపాధ్యాయులను, ఉపాధ్యాయ వృత్తిని గౌరవించే విధంగా మెలగాలనీ కోరుకుంటున్నాం. లేని యెడల అలాంటి యాజమాన్యాలపై విద్యాశాఖ అధికారులు, ప్రభుత్వాని కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం తెలిపారు. భవిష్యత్ తరాలకు విద్యార్థులకు విద్యాబుద్దులు చెప్పే ఉపాధ్యాయులను కాపాడుకునే భాద్యత అందరి పై ఉంది. దేశ భవిష్యత్ తరగతి లో ప్రారంభం మవుతున్నది. పూర్వం గురుకుల విద్యా వ్యవస్థ లో ఉపాధ్యాయులు అంటే చాలా గౌరవం సమాజం లో ఉండేది.ఉపాధ్యాయ వృత్తి లో ఇప్పటికి ఆత్మ అభిమానం తో వస్తున్నారు వారిని గౌరవించి ఉన్నత విద్యకోసం అండగా ఉండాలని తెలిపారు.

## విద్యపై మమకారానికి నిదర్శనమే ఈ పురస్కారం



**టీ మీడియా, ఏప్రిల్ 2, గోదావరిఖని:** పారిశ్రామిక ప్రాంతం గోదావరిఖనికి చెందిన వికాస్ జూనియర్ కళాశాల డైరెక్టర్, విద్యా సేవకుడు, సమాజ సేవకుడిగా విశేష సేవలు అందించిన నాగండ్ల రవికుమార్ కు శిఖర ఆర్ట్స్ నంది అవార్డును నిర్వాహకులు ప్రధానం చేశారు. మంగళవారం రవీంద్రభారతిలో దాని నిర్వాహకులు ఈ అవార్డును ప్రధానం చేసి ప్రశంసించారు. ఈ సందర్భంగా సరస్వతీ మాత ఉపాసకులు దైవాజ్ఞ శర్మ మాట్లాడుతూ తన చేతుల మీదుగా ఈ అవార్డు నాగన్న రవికుమార్ కు ప్రధానం చేయడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. విద్యా సేవకుడిగా, సమాజ సేవకుడిగా గుర్తింపు పొందిన రవికుమార్ బంగారు నంది ప్రతిభా పురస్కార్ అవార్డుకు పూర్తిగా అర్హులని ప్రశంసించారు. విద్యపై మమకారానికి నిదర్శనమే ఈ పురస్కారం తీసుకోవడం అన్నారు. నిత్యం విద్యార్థుల కోసం ఆలోచన చేసే సాధారణ కుటుంబం నుంచి ఈ స్థాయికి ఎదిగిన విద్యావేత్త రవికుమార్, తెలంగాణ జాతి గర్వించదగిన ఆణిముత్యం అన్నారు. చదువు సంస్కారంతోపాటు భవిష్యత్తును నిర్మిస్తుందని నమ్మిన వ్యక్తి, ఈయన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. శిఖర ఆర్ట్స్ కార్యక్రమ డైరెక్టర్ ఉప్పులేటి నరేష్ సేవలు ప్రశంసనీయమని తెలిపారు. సేవకులను ఘనంగా పురస్కరించుకోవడం శుభ పరిణామం అని, సమాజ పౌరుల యొక్క బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమామహేశ్వరరావు, జెకె భార్గవి, ప్రముఖ కథ రచయిత సినీ దర్శకులు మౌనశ్రీ, మల్లి ప్రముఖ సిని కథా రచయిత భవాని రెడ్డి, కిరణ్ కుమార్, సుజాత, చక్రపాణి, శిఖర ఆర్ట్ సభ్యులు అవార్డు గ్రహీతలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో చదివి నవోదయలో సీటు సాధించిన విద్యార్థి

- ప్రైవేటు పాఠశాలలకు దీటుగా, ఎండపల్లి ప్రభుత్వ పాఠశాల




**టీ మీడియా, ఏప్రిల్ 2, ఎండపల్లి :** ఎండపల్లి మండల కేంద్రంలో ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్నా, విద్యార్థి బొ%శీ%గాని సాత్విక్ జవహర్ నవోదయ పాఠశాలలో 6,వ తరగతి అర్హత సాధించాడు. ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి,తోడేటికుమారస్వామి,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులను ఎం ఇ ఓ బత్తుల భూమయ్యను విద్యార్థి తల్లిదండ్రులు, గ్రామస్థులు,వివేకానంద యూత్ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రైయివేట్ స్కూళ్లకు దిటుగా విద్య ను అందిస్తామని ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులు కల్పిస్తామని నాణ్యమైన విద్యను అందించి విద్యార్థులను రానున్న పోటీపరీక్షలల్లో విజయం సాధించే విధంగా తీర్చి దిద్దుతామణి, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని ఇసంవత్సరం లో ఒక్క నవోదయ సీటుతొ మొదలయింది అని రానున్న రోజులల్లో ప్రతి సంవత్సరం ఎంతో మంది విద్యార్థులకు సిటు సాధించే విధంగా విద్యను అందిస్తామని అన్నారు.తదానంతరం విద్యార్థి తల్లిదండ్రులు మాట్లాడుతూ నవోదయ కోచింగ్ ప్రారంభించిన మొదటి సంవత్సరంలొ నె మాకొడుకు సాత్విక్ సీటు సాధించడం సంతోషంగా ఉందని, ఉపాధ్యాయులకు విద్యార్థి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా వివేకానంద యూత్ ఆధ్వర్యంలో విద్యార్థి తల్లికి తండ్రికి విద్యార్థికి షాల్వా కప్పి సన్మానించారు అధ్యక్షుడు డాక్టర్ నగేష్ సభ్యులు రాజేందర్,కిరణ్, రవి, రాజేశం,ప్రశాంత్,కిట్టు,రవి సతీష్,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైతు దీక్షలో బండికి మద్దతుగా గుండబోయిన




**టీ మీడియా, ఏప్రిల్ 2, గోదావరిఖని:** కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పాటు అయినా నాటి నుండి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై మంగళవారం కరీంనగర్ కలెక్టరేట్ కార్యాలయం ముందు బండి సంజయ్ ఆధ్వర్యంలో చేపట్టిన రైతు దీక్షను బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ తో కలిసి దీక్షలో పాల్గొని మద్దతు తెలిపిన గుండాబోయిన లక్ష్మణ్ యాదవ్. ఈ సందర్భంగా పెద్దపెల్లి బిజెపి పార్లమెంట్ కోకన్వీనర్ గుండా బోయిన లక్ష్మణ్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడం కోసం తెలంగాణ ప్రజలను మోసం చేస్తూ ప్రమాణస్వీకారం చేసిన మొదటి రోజునే ప్రజలందరికీ రెండు లక్షల రుణమాఫీ చేస్తామని, రైతులందరికీ 15 వేల రూపాయలు రైతు భరోసా ఇస్తామని, కౌలు రైతులందరికీ కూడా 12,000 ఇస్తామని, రైతు బీమా కూడా ఇవ్వకుండా పంట నష్టపోయిన రైతులకు పంట నష్టం ఎకరాకు 25000 ఇవ్వకుండా రైతులను మోసం చేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆరోపించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చలేని ఎడల రైతుల పక్షాన పోరాటం చేస్తామనిపేర్కొన్నారు. ఆయనతో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షీలారపు పర్వతాలు,ఈర్ల శంకర్, శేఖర్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక



**టీ మీడియా, ఏప్రిల్ 2, వనపర్తి బ్యూరో :** ఏప్రిల్ 2న రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ చిన్నారెడ్డి నివాసంలో సీనియర్ ఇతర పార్టీల రాజకీయ నాయకులు బిజెపిలో 20 సంవత్సరాలు పనిచేసి రెండుసార్లు జిల్లా బిజెపి దళిత మోర్చా అధ్యక్షుడు పనిచేసి అనేక కార్యక్రమాలు నిర్వహించిన ఆగుపోగు కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. శంకర్ గత 25 సంవత్సరాలు బిజెపిలో పని చేస్తూ పట్టణ బిజెపి ఉపాధ్యక్షులుగా కొనసాగుతూ వనపర్తి పట్టణ మోచి సంఘం అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. ప్రజాక్షేత్రంలో అనుభవం ఉన్న నాయకులు పార్టీలో చేరడం సంతోషకరమైన విషయమని చిన్నారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బి కృష్ణ, పరశురాం, మాలగుట్ట యాది, దాసరాజు భాస్కర్, నాగరాజు, రాగి వేణు, మాజీ వైస్ ఎంపీపీ చిట్యాల సురేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు దివాకర్, రోహిత్, నరసింహ గద్దం వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## సత్వరమే పింఛన్లు పంపిణీ చేయాలి



**టీ మీడియా, ఏప్రిల్ 2, మహానంది:** మహానంది మండలంలోని వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పింఛన్లు సత్వరమే పంపిణీ చేయాలని ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డికి మంగళవారం వినతి పత్రం అందజేశారు. శ్రీశైలం నియోజవర్గ టిడిపి సమన్వయకర్త బన్నూరు రామలింగారెడ్డి అధ్యక్షతన టిడిపి శ్రేణులు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ.. మండలంలోని పింఛన్ దారులకు సత్వరమే, అధికారులు పింఛన్ అందే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వం ఖజానా ఖాళీ కావడంతో, తెలుగుదేశం పార్టీ పై దుష్ప్రచారం చేస్తుందన్నారు.వాలంటీర్లు కాకుండా సచివాలయం సిబ్బంది, ద్వారా పింఛన్ పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు ఉల్లి మధు,సర్పంచ్ అస్లాం భాష, జనార్దన్ రెడ్డి,ంద్రమౌళీశ్వర్ రెడ్డి, పాణ్యం ప్రసాదరావు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## అసైన్డ్ భూమి నుండి యదేచ్ఛగా మట్టి మాఫియా



**టీ మీడియా, ఏప్రిల్ 2, జన్నారం :** ఊట్ల గ్రామాల సమీపంలో ఉన్న సబ్‌స్టేషన్ వెనకాల నుండి, కుంటల నుండి రాత్రి వేళల్లో కొంతమంది లీడర్లకు సంబంధించిన వెంచర్లకు మట్టిని తరలిస్తూ ఉదయం వేళ మట్టిని వెంచర్లో ఎవరు గుర్తుపట్టకుండా భూమికి సమాన లెవల్లో చెయ్యడం వీరి ప్రత్యేకత, ఎవరైనా వచ్చి అడిగితే మట్టి కుప్పలు ఎక్కడ లేవని చూపించడం, మట్టి కుప్పలు లేకపోవడంతో అధికారులు దీనిని నిర్లక్ష్యం చేయడం జరుగుతుంది. ఇలాంటి వ్యవహారాలపై స్పందించిన లోకల్ స్థానిక నాయకులు కూడా ఇప్పుడు మాట్లాడకపోవడంపై ప్రజల్లో కొద్దిగా ఆందోళన కలిగిస్తుంది. దీనిపై స్థానిక ఆర్ ఐ మరియు ఎమ్మార్వో తక్షణమే స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రెండు గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు.

## నీలం మధుకే సంపూర్ణ మద్దతు

- పటాన్ చెరు మాజీ జెడ్పిటిసి మాదిరి జైపాల్



**టీ మీడియా, ఏప్రిల్ 2, పటాన్చెరు :** నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ కే తన సంపూర్ణ మద్దతు ఉంటుందని పటాన్ చెరు మాజీ జెడ్పిటిసి మాదిరి జైపాల్ అన్నారు. మెదక్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి నీలం మధు పటాన్ చెరు మాజీ జెడ్పిటిసి మాదిరి జైపాల్ ను మ ర్యా ద పూ ర్వ క ం గా కలుసుకున్నారు. ఎంపీ ఎన్నికలలో గెలుపు కోసం తనవంతుగా కృషి చేస్తానని జైపాల్ ఈ సందర్భంగా నీలం మధుకు హామీ ఇచ్చారు. తప్పకుండా గెలిచి పార్లమెంటులో అడుగు పెట్టాలని కూడా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రెసిడెంట్ నరసింహ రెడ్డి , కౌన్సిలర్ కొల్లూరు మల్లేష్, ప్రతాప్ కృష్ణ, మైనార్టీ నాయకులు మతీన్, ఐలా చైర్మన్ జనార్ధన్ రెడ్డి, శ్రీకాకుళం అసోసియేషన్ ప్రెసిడెంట్ అమరేందర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## బమ్మెర పోతన పనులను పరిశీలించిన కలెక్టర్

**టీ మీడియా, ఏప్రియల్2, పాలకుర్తి :** జనగామ జిల్లాపాలకుర్తి మండలంలోని బమ్మెర పోతన పనులను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బమ్మెర పోతన పనులను త్వరితగతిన పూర్తిచేయాలని,అలాగే మిగిలిన పనుల నిమిత్తం బడ్జెట్ కు సంబంధించి అవసరమైన మేరకు నిధుల మంజూరుకి ప్రాతిపాదనలు పంపాలని ఆదేశించారు. అనంతరం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తహసీల్దార్ కార్యాలయంలోని ఎన్నికల శిక్షణ కేంద్రాన్ని సందర్శించి ఈ శిక్షణ కార్యక్రమానికి మండలం నుంచి మొత్తం (304) మంది హాజరైనట్లు తెలిపారు. రానున్న లోక్ సభ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని,పీఓలు, ఏపీఓలకు ఎన్నికల నిర్వహణపై మొదటి శిక్షణ కార్యక్రమం ప్రారంభమైనట్లు చెప్పారు. ఇందులో భాగంగా వారికి పోస్టల్ బ్యాలెట్, ఈవీఎంలకు సంబంధించి తగు సూచనలు చేశారు.అంతకుముందు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పీఓలు, ఏపీఓలకు శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ఘనపూర్ వెంకన్న, తహసీల్దార్ వెంకటేశం, డీఈఈ జీవన్, ఈఈ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మరణించిన కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు భద్రత చెక్ అందజేత

- పోలీస్ కుటుంబాలకు అండగా నిలుస్తాం
- పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్



**టీ మీడియా, ఏప్రిల్ 2, గోదావరిఖని టౌన్ :** రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆర్మ్డ్ విభాగంలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ టి. మధు పీసీ.352 అనారోగ్యంతో మరణించగా ఆయన భార్య లత, కుమారుడు సాయి చరణ్ లకి భద్రత ఎక్స్గ్రేషియా 8,00,000 (ఎనిమిది లక్షల రూపాయల) చెక్ ను మంగళవారం రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజీ) తన కార్యాలయం లో వారికి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా మరణించిన కానిస్టేబుల్ కుటుంబ ప్రస్తుత స్థితిగతులను సీపీ అడిగి తెలుసుకోవడంతో పాటు, వారి కుటుంబానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రభుత్వపరంగా అందాల్సిన ఇతర బెనిఫిట్లను తక్షణమే అందజేసేవిదంగా చూస్తామని తెలియజేశారు. పోలీస్ సిబ్బంది కుటుంబాల సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చడం తో పాటు వారి కుటుంబాలకి అండగా ఉంటామని సీపీ అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు, ఏఆర్ ఏసీపీ సురేంద్ర, ఏఓ అశోక్ కుమార్,ఆర్ఐ అడ్మిన్ దామోదర్, ఆర్ఐ హెూం గార్డ్స్ మల్లేశం, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లాకుంట పోచలింగం, సూపరింటెండెంట్ సంధ్య పాల్గొన్నారు.



## కల్తీ కల్లు తాగి ఆరుగురికి అస్వస్థత..

**టీ మీడియా, ఏప్రిల్ 2,వేములవాడ :** కల్తీ కల్లు వారి ప్రాణాలమీదకు తెచ్చింది, కల్తీకల్లు తాగడంతో తీవ్ర అస్వస్థకు గురయారు, ఈ విషాదకర ఘటన వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. అస్వస్థకు గురైన సురేష్, ప్రకాష్, తిరుపతి, శ్రీనివాస్, రాజు, రాజులను గ్రామస్థులు గమనించి చికిత్స నిమిత్తం వేములవాడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఇందులో అయిదుగురు పరిస్థితి మెరుగ్గా ఉన్నట్లుగా వైద్యులు గుర్తించారు, ఒకరు పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు.డీఎస్పీ నాగేంద్రాచారి, రూరల్ ఎస్ఐ మారుతి ఆసుపత్రికి చేరుకొని వివరాలు అడిగి తెలుసుకున్నారు.రూరల్ ఎస్ఐ మారుతి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## కూలీ దారుణ హత్య..

**- స్నేహితులే కొట్టి చంపారా..?**

**టీ మీడియా, ఏప్రిల్ 2,వేములవాడ:** పట్టణంలో దారుణం చోటు చేసుకుంది, పట్టణంలోని భగవంత నగర్‌లో సిర్రం మహేశ్ (46) అనే వ్యక్తి దారుణ హత్య సంఘటన చోటు చేసుకుంది. మృతునిది ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామంగా గుర్తించిన పోలీసులు.గత కొన్ని సంవత్సరాలుగా వేములవాడలో కూలీ పని చేస్తూ ఉపాధి పొందుతున్న మహేశ్ రాత్రి స్నేహితులతో కలిసి మద్యం తాగిన మత్తులో గొడవ జరిగినట్లుగా స్థానికులు, పోలీసులు అనుమానిస్తున్నారు. స్నేహితులే కొట్టి చంపారా..? లేక ఇతర వేరే కారణాలు ఏమైనా ఉన్నాయా అనే కోణంలో విచారిస్తామని డి.ఎస్.పి తెలిపారు. ఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.



## మండలం వైపు చూడని ఎక్సైజ్ శాఖ అధికారులు

**- రోజు రోజుకు పెరిగిపోతున్న గుడుంబా అడ్డాలు**

**- సామాన్యులను నిండా ముంచుతున్న సారా కేంద్రాలు**

**టీ మీడియా, ఏప్రిల్ 2, చిన్నంబావి:** చిన్నంబావి మండలం లోని పలు గ్రామాల్లో సారా విక్రయ కేంద్రాలు రోజు రోజుకు భారీగా పెరిగిపోతున్నాయి. ఎక్సైజ్ శాఖ అధికారులు మండలం వైపు కన్నెత్తి చూడక పోవడం తో సారా అమ్మే వారికి అడ్డు అదుపు లేకుండా పోయింది. పలు గ్రామాల్లో మద్యం దుకాణాలు బంద్ కావడం తో,సామాన్యుల అడుగు సారా దుకాణాల వైపు మళ్లింది.ఇదే అదనుగా భావించి సారా దుకాణాల వారు సామాన్యులను నిండా ముంచుతున్నారు.పలు గ్రామాల్లో సారా దుకాణాల దారులు ఇష్టా రితిలో వ్యవహరిస్తూ గొడవలకు కారణమవుతున్నారు.ఇక నైనా ఎక్సైజ్ శాఖ అధికారులు స్పందించి సారా దుకాణ దారుల పై తగు చర్యలు తీసుకోవాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# మల్కాజ్‌గిరిలో మనకు పోటీ

# కాంగ్రెస్‌తో కాదు.. బీజేపీతోనే

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**టీ మీడియా, ఏప్రిల్ 2, మల్కాజ్‌గిరి :**

మల్కాజ్‌గిరి పార్లమెంట్‌లో మనకు పోటీ కాంగ్రెస్‌తో కాదు.. బీజేపీతోనే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తేల్చిచెప్పారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన పొరపాట్లను మళ్లీ జరగనివ్వొద్దని కేటీఆర్ సూచించారు. మంగళవారం మేడ్చల్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన మల్కాజ్‌రి పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. మేడ్చల్ అంటనే మాస్.. మల్లన్న మారి మాస్.. కేతక్క కూడా సూపర్. ఆమె మాట్లాడుతుంటే మరింత వినబుద్ది అవుతుంది. ఆమె మాట్లాడిన తర్వాత మాట్లాడాలంటే యాటకూర తిన్నాక తోటకూర తిన్నట్టు ఉంటది. మల్లా రెడ్డి మేడ్చల్‌కే పరిమితం కాకుండా.. రాష్ట్రమంతా తిరగాలి. మిగతా నియోజకవర్గాల్లో కూడా ఆయన గొంతు అవసరం అని కేటీఆర్ పేర్కొన్నారు. మల్లారెడ్డి ఎమ్మెల్యేగా, మంత్రిగా సేవలందించి ఎన్నో రకాల సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేశారు. ఆయన నియోజకవర్గంలో 10 మున్సిపాలిటీలు ఉంటే అన్నింటికి అన్ని గెలిచారు. అయితే గెలిచింది మల్లారెడ్డి అంటున్నారు కానీ గెలిపించింది మీరు. మీరు కష్టపడితేనే 10కి 10 గెలిచాం. ఎంతో కమిట్ మెంట్ ఉంటేనే ఇది సాధ్యమైంది. మేడ్చల్‌లో బీఆర్ఎస్ బలమేందో తెలిసిపోయిందని కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి సామాజిక సేవలు చేస్తూ మల్కాజ్‌గిరి పార్లమెంట్‌లోని ప్రజలతో కలిసి మెలిసి ఉన్నారు. బ్రహ్మాండంగా ఆయనకు సేవాగుణం ఉంది. వారిని కేసీఆర్ పిలిచి ఆశీర్వదించి అభ్యర్థిగా ప్రకటించారు. మనకు కాంగ్రెస్‌తో పోటీ లేదు. కేవలం డమ్మీ అభ్యర్థిని మన ప్రాంతంతో సంబంధం లేని వ్యక్తిని నిలబెట్టారు. చేవెళ్లలో రిజెక్ట్ చేస్తే ఇక్కడ బలవంతంగా నిలబెట్టారు. ఇక్కడ మనకు పోటీ బీజేపీతోనే అని కేటీఆర్ స్పష్టం చేశారు.

# సుప్రీంకోర్టుకు క్షమాపణలు చెప్పిన బాబా రాందేవ్



**టీ మీడియా, ఏప్రిల్ 2, న్యూఢిల్లీ:**

పతంజలి ఉత్పత్తుల గురించి తప్పుడు యాడ్స్ ఇచ్చిన కేసులో యోగా గురువు బాబా రాందేవ్ మంగళవారం సుప్రీంకోర్టు ముందు క్షమాపణలు చెప్పారు. ఆ కేసులో ప్రత్యక్షంగా మంగళవారం ఆయన కోర్టుకు హాజరయ్యారు. రాందేవ్, బాలకృష్ణలు వ్యక్తిగతం హాజరు కావాలని కోర్టు ఆదేశించిందని, ఆ ఆదేశాల ప్రకారం ఆ ఇద్దరూ కోర్టుకు వచ్చినట్లు వాళ్ల తరపు న్యాయవాది వెల్లడించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ దాఖలు చేసిన కేసులో రాందేవ్ బాబా క్షమాపణలు తెలిపారు. పతంజలి సంస్థ ఉత్పత్తులకు గురించి మెడికల్ యాడ్స్ ఇవ్వడాన్ని సుప్రీంకోర్టు తప్పుపట్టింది. ఈ కేసులో గతంలో పతంజలి ఎండీ ఆచార్య బాలకృష్ణ ప్రత్యక్షంగా కోర్టుకు క్షమాపణలు చెప్పారు. జస్టిస్ హిమా కోహ్లీ, అషానుద్దిన్ అమానుల్లాలతో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారించింది. వారం రోజుల్లోగా మెడికల్ యాడ్స్ కేసులో కొత్త అఫిడవిట్ దాఖలు చేయాలని బాబా రాందేవ్, బాలకృష్ణకు సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చింది.



## బాలిస్టిక్ క్షిపణిని పరీక్షించిన ఉత్తర కొరియా

**టీ మీడియా, ఏప్రిల్ 2, ప్యోంగ్యాంగ్:**

ఉత్తర కొరియా మంగళవారం ఇంటర్మీడియట్ రేంజ్ బాలిస్టిక్ క్షిపణిని పరీక్షించింది. జపాన్ సముద్ర జలాల దిశగా ఆ మిస్సైల్‌ను టెస్ట్ చేసింది. ఆ క్షిపణి ప్రొజెక్టైల్ సముద్ర జలాల్లో పడినట్లు జపాన్ రక్షణ మంత్రి తెలిపారు. ఉత్తర కొరియా పశ్చిమ తీరం నుంచి దాన్ని పరీక్షించినట్లు తెలుస్తోంది. విమానాలకు కానీ నౌకలకు కానీ ఎటువంటి నష్టం జరగలేదని ప్రభుత్వం వర్గాలు చెబుతున్నాయి. ఈ ఏడాది బాలిస్టిక్ క్షిపణిని పరీక్షించడం ఇది మూడవసారి. ఆ క్షిపణికి హైపర్‌సోనిక్ వార్‌హెడ్‌ను అమర్చినట్లు దక్షిణ కొరియా మిలిటరీ అధికారులు వెల్లడించారు. సుమారు 600 కిలోమీటర్ల దూరం ఆ క్షిపణి ప్రయాణించి ఉంటుందని అంచనా వేశారు. జపాన్ ప్రధాని ఫుమియో కిషిదా ఈ ప్రయోగాన్ని ఖండించారు. ఉత్తర కొరియా ఈ ఏడాది చాలా సార్లు బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించిందని, దీంతో ప్రాంతీయ భద్రతకు ముప్పు ఉందని, దీన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదించబోమని ఆయన అన్నారు.



## జగన్ ధనదాహంతో ఇసుక మాయం : నారా లోకేశ్

**టీ మీడియా, ఏప్రిల్ 2, మంగళగిరి :**

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ మంగళవారం మంగళగిరి నియోజకవర్గంలో భవన నిర్మాణ కార్మికులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మికులు తమ సమస్యలను లోకేష్‌కు విన్నవించారు. అమరావతి నిర్మాణం నిలిచిపోవడంతో తామంతా రోడ్డున పడ్డామని వారు ఆవేదన వెలిబుచ్చారు. అనంతరం లోకేష్ మాట్లాడుతూ.. జగన్ ధనదాహంతో ఇసుక అందుబాటులో లేకుండా పోయిందని ఆరోపించారు. దీంతో రాష్ట్రంలోని 30 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు పనులు లేక రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ పాలనలో ట్రాక్టర్ ఇసుక రూ. 1,500 ఉంటే, జగన్ రెడ్డి పాలనలో రూ. 5 వేల నుంచి రూ. 7 వేల వరకు ధర పలుకుతోందని ఆరోపించారు. జగన్ ప్రభుత్వం వచ్చాక ఇసుక అందుబాటులో లేకుండా పోవడంతో పనులు లేవని వెల్లడించారు. ప్రజాప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఇసుక రేటు తగ్గించి అమరావతి నిర్మాణ పనులు వేగవంతం చేస్తామని హామీ ఇచ్చాను. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేస్తానిన భరోసా ఇచ్చారు.


డిజిటల్ మీడియాలో అగ్రగామిగా ఉన్న స్పాట్ న్యూస్ స్పీడ్‌గా అందించే టీ-మీడియాలో పనిచేయడానికి , జిల్లా, నియోజక వర్గ, మండల ఇంచార్జీలు , విలేకరులు కావలెను.

విలేకరులు కావలెను.

Regd. No. 100/20

T MEDIA

అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత

కొత్తవారికి అవకాశం ఉంటుంది.

ఆసక్తి కలవారు తమ వివరాలను క్రింది నెంబర్లకు పంపండి

8500515365, 7382990365, 8919710365



టి- మీడియా న్యూస్ ఏజెన్సీ & మీడియా కన్సల్టెన్సీ

GST IN - 36FDKPS 1308PZX

అన్ని పార్టీలు వారికి రాజకీయ ఉపన్యాస పాయింట్స్

- ప్రత్యేక (డిజిటల్, ప్రింట్) సంచికలు
- సోషల్ మీడియా సర్వీసెస్
- పత్రికలకు వార్తలు, స్టోరీలు
- అన్నిరకాల యాడ్స్ డిజైనింగ్

T MEDIA

tmedia.net.in, epaper.tmedia.net.in, News Agency & Media Consultancy, Youtube Channel, Facebook, Instagram, Twitter

ప్రెస్‌మీట్ ఏర్పాటు, ప్రెస్‌నోట్లు తయారీ, ప్రత్యేక దిన పత్రిక డిజిటల్ ఎడిషన్‌లు కోసం

దేశంలో ఎక్కడి వారు అయిన సంప్రదించండి :

8919710365 కు కాల్ చేయండి

మార్కెటింగ్‌లో పార్ట్ టైమ్/ఫుల్ టైమ్ పని చేయుటకు కావలెను

టీ మీడియా లోని ప్రింట్ /ఈ పేపర్ /పెళ్లి పందిరి /ఆన్లైన్ విభాగం /ఎలక్ట్రానిక్ విభాగం ల లో (టోటల్ తెలుగు మీడియా) మార్కెటింగ్ లో పార్ట్ టైమ్/ఫుల్ టైమ్.. (30నుండి 40శాతం )కమిషన్ బేసిక్ పై పని చేయూటకు ఆసక్తి ఉన్నవారు 8500515365 కి పంపగలరు. అవసరం అయిన శిక్షణ ఇస్తాము. నెలకు కనీసం గా రు 20వేలు ఆదాయం పొందే అవకాశం ఉంటుంది.

తమ వివరాలు :

పేరు :..........................................................................

ప్రస్తుత నివాసం :.............................చదువు) :.............................

సెల్ నెంబర్ :.......................................................................